## భక్తులతో కిటకిటలాడిన ఉజ్జయినీ మహాకాళీ దేవాలయం



**ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారు, అమ్మ వారి దర్శనానికి తరలి వచ్చిన భక్తులు**

బేగంపేట జులై 3,ప్రభాతవార్త : సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయానికి భక్తుల తాకిడి కొనసాగుతుంది.భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలన్నీ క్రిక్కిరిసి పోతున్నాయి.ఈ నెల 9వ తేదీన అమ్మ వారి ఆషాడ బోనాల ఉత్సవం 10న రంగం కార్యక్రమం ఉన్నాయి.లష్కర్ లో మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతరంటే చాలు ఆ ప్రాంతం అంతా సందడిగా మారిపోతుంది.జాతర ను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే ఆలయం తో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయాలు సైతం ఆషాడ జాతర శోభను సంతరించుకున్నాయి.ఇప్పటికే ప్రారంభమైన ఘటోత్సవాల ఊరేగింపుతో వీధులన్నీ భక్తి పారవశ్యంతో పులకించిపోతున్నాయి.ప్రతి ఏటా అమ్మ వారికి ఆషాడ మాసంలో బోనాలు సమర్పించే వారి సంఖ్య పెరుగుతుండటంతో జాతర రోజున ఆలయం వద్ద పెద్ద రద్దీ నెలకొంటుంది.ప్రతి ఏడాది పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వయంగా ఆలయ ఏర్పాట్లపై ఎప్పటి కప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.ఈ ఏడాది కూడా జాతరకు ముందు గానే అన్ని ముఖ్య శాఖల అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించి తగిన ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించారు.ఆలయంలో భక్త లు అమ్మ వారిని దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యూలైన్ల ఏర్పాట్లు చకా చకా జరుగుతున్నాయి. విద్యుద్దీపాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. శుక్ర,శని,ఆది,సోమ వారాల్లో అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు.

## రూ.50లక్షల విలువైన డైమండ్ ఉంగరం చోరీ

### ఆస్పత్రి సిబ్బంది చేతివాటం

హైదరాబాద్, జూలై 3,ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లోని ఓప్రైవేట్ ఆస్పత్రి సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. చికిత్స కోసం వచ్చిన మహిళ నుంచి రూ. 50లక్షలు విలువ చేసే డైమండ్ ఉంగరాన్ని చోరీ చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఎఫ్ఎంఎస్ దంత,చర్మ ఆస్పత్రిలో ఈఘటన జరిగింది. జూన్ 27న ఎఫ్ఎంఎష్ ఆస్పత్రికి బంజారాహిల్స్‌కు చెందిన ఓమహిళ చికిత్స కోసం వచ్చింది. చికిత్స చేసుకునేటప్పుడు చేతికున్న డైమండ్ రింగ్‌ను తీసి పక్కన పెట్టిన ఆంమహిళ.. తర్వాత ఉంగరాన్ని మంరచిపోయి ఇంటికి వెళ్ళింది. ఆలస్యంగా ఉంగం విషయాన్ని గుర్తించి ఆమహిళ హాస్పిటల్‌కు వెళ్ళి సిబ్బందిని నిలదీసింది. సిబ్బంది ఎంతకూ సమాధానం చెప్పక పోవడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిందఇ . పోలీసులు ఆస్పత్రి సిసి కెమెరాలు తనిఖీ చేస్తుండగా అందులో పనిచేఇసే ఓమమిళ సిబ్బంది నిజం ఒప్పుకుంది. టిష్యూపేపర్‌లో ఉంగరాన్ని చుట్టి పర్స్‌లో దాచిపెట్టానని ..అనంతరం భయంతో బాత్రూం కామెడ్‌లో పడేశానని పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు బాత్రూం తవ్వి ఉంగరాన్ని బయటకు వెళ్ళికి తీశారు. మహిళను అందుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## రెగ్యులర్ చేయాలని నల్లబాడ్జీలతో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన




తార్నాక, జులై 3 ప్రభాతవార్త: తమను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నల్లబ్యాడ్జిలతో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన చేశారు. ప్లకార్డులతో తమను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఓ.యూ జేఏసి చైర్మన్ డా.పరుశురాం మాట్లాడుతూ గత రోజులుగా తాము ఆందోళన చేస్తున్నామని ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. లేని పక్షంలో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ డా. డి.ధర్మతేజ, డా.జితేందర్ రెడ్డి, డా.శైలజ రెడ్డి, డా.వినితా పాండే, అంబటి శ్రీనివాస్, డా.తిరుపతి, డా.కవితా రెడ్డి, విజయ్, డా.శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు



**కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డికి దేవాలయాల కమిటిల ప్రతినిధులు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం**

మైలార్‌దేవ్‌పల్లి,జూలై 3 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం ఉమ్మడి దేవాలయాల కమిటి ప్రతినిధులు,శ్రీ బాల రామకృష్ణ భక్త భజన మండలి కమిటి సభ్యులు కలిశారు.బోనాలు జాతర ఉత్సవాలు సందర్భంగా దేవాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని వారు కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కట్ట మైసమ్మ దేవాలయం,నల్ల పోచమ్మ గుడితోపాటు అన్ని దేవాలయాలు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండ వసతులు కల్పిస్తామన్నారు.దేవాలయం కమిటి అధ్యక్షులు అక్కిం కృష్ణయాదవ్, ప్రధాన కార్యదర్శి రావుల భాస్కర్, కోశాదికారి కె.అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



హైదరాబాద్,జూలై 3 ప్రభాతవార్త : వ్యాస మహర్షి జన్మతిథిని పురస్కరించుకుని ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం సాయి బాబా ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. దక్షిణ షిరిడీగా పేరుగాంచిన దిల్‌షుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో జరిగిన వేడుకల్లో బాబాను దర్శించుకోవడానికి తెల్లవారు జాము నుంచే భక్తులు నిండిపోయారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షిరిడీ సాయి ట్రస్ట్ చైర్మన్ గుండా మల్లయ్య గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బోడుప్పల్, బుద్ధానగర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం సాయిబాబాకు దివ్య పంచామృతం, పవిత్ర గంగా జలముతో విశేష అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, అర్చనలు జరిగాయి. ఈ వేడుకల్లో పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు నవీన్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డిలు ఆలయంలో కొలువైన సాయిబాబాను దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం కమిటీ చైర్మన్ అనిల్‌సింగ్, సెక్రటరీ కృష్ణారెడ్డి, మెంబర్లు ఇంద్రసేనారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొని భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాగ్‌అంబర్‌పేట, బాగ్‌లింగంపల్లి, అంబర్‌పేట బాబునగర్, గోల్నాక, పంజాగుట్ట, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లోని సాయిబాబా ఆలయాల్లో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి.



**బోడుప్పల్, బుద్ధానగర్‌లోని ఆలయంలో కొలువైన శ్రీ షిరిడీ సాయిబాబా, పక్కచిత్రంలో గురుపౌర్ణమి వేడుకలకు తరలివచ్చిన భక్తులు**

## ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారు

### దక్షిణ మండలం అడిషనల్ డిసిపి ఆనంద్

చార్మినార్,జూలై 3 ప్రభాతవార్త : ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరువుకుంటున్నారని దక్షిణ మండలం అడిషనల్ డిసిపి ఆనంద్ అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా సోమవారం ఆయన కుటుంబ సమేతంగా రాజన్నబావి షిరిడీ సాయిబాబా సంస్థానం ట్రస్ట్ శ్రీ భవానీశంకరా దేవాలయంలో జరిగిన శ్రీ షిరిడి సాయిబాబా గురు పూర్ణిమ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయాలలో గురువుకు గొప్ప విశిష్టతమైన స్థానం ఉందని తెలిపారు.పాతబస్తీకి చెందిన పలువురు నాయకులు,దేవాలయం కమిటి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**గురు పూర్ణిమ కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ మండలం అడిషనల్ డిసిపి ఆనంద్**

## స్వాతంత్ర్య సమరయోధుని సత్కరించిన హర్యానా గవర్నర్



బేగంపేట జులై 3,ప్రభాతవార్త : సామాన్యుని ఇంటికి ఒక గవర్నర్ స్వయంగా వచ్చి అతన్ని సత్కరిస్తే ఆ ఆనందం రెండు కళ్లలో సన్నని నీటి తుంపరులను బయటకి రప్పించింది.ఈ సంఘటన సోమవారం చోటు చేసుకుంది.హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం బీజేపీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది రవీందర్ ఇంటికి వచ్చారు.రాంగోపాల్‌పేట డివిజన్ గైదిన్ బాగ్ లోని రవీందర్ ఇంటికి వచ్చిన దత్తాత్రేయ ఆయన తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీరాములును శాలువాతో సత్కరించారు. పార్టీలో ఎన్నో ఏళ్లుగా తనకు పరిచయం ఉండటంతో పాటు నిఖార్సయిన కార్యకర్తగా పనిచేస్తున్న రవీందర్ కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కల్సుకునేందుకే వచ్చినట్లు దత్తాత్రేయ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల వివరాలు ఆరాతీసి వారి యోగ క్షేమాలు అడిగి తెల్సుకున్నారు.చాలా తక్కువ మంది మాత్రమే నమ్ముకున్న సిద్ధాంతాన్ని,వ్యక్తులను గౌరవిస్తుంటారని, అలాంటి కోవకు చెందిన వాడు రవీందర్ అని ఆయన అభిప్రాయపడ్డారు. దత్తాత్రేయ తో పాటు మహంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ ఉన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న గురుకుల పాఠశాల

### బోరబండ సైట్ 3లోని బాలికల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని బాలికల ధర్నా



యూసుఫ్‌గూడ, జూలై 3, ప్రభాతవార్త : బోరబండ సైట్ 3లోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో సమస్యలతో సతమతమవుతున్నారు. దాదాపు 540మంది బాలికలు ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్నారు. 5వతరగతి నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు ఇందులో ఉండగా వారిని చూసుకునేందుకు సరైన సిబ్బంది లేకపోవడం ఉండేందుకు సరిపడ హాస్టల్ గదులు లేక తరగతి గదుల్లోనే నిద్రిస్తున్నారు. ఆగదులకు సరియైన డోర్లు, కిటికీలు, ఫ్యాన్‌లు, లేవు బాలికలు ఉపయోగించుకునేందుకు మూత్రశాలలు కూడా లేవు.వాడుకునేందుకు నీటి సౌకర్యం లేకపోవడంతో నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు మాటల్లో చెప్పే విధంగా ఆచరణలో చేస్తే మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఇంటర్ చదివే విద్యార్థినిలకు నీట్,ఐఐటి,ఎమ్‌సెట్ కోచింగ్‌లు ఇవ్వడానికి కూడా సిబ్బంది లేరు, దీనితో విద్యార్థినిలు టీసీలు తీసుకుని వెళ్లిపోవడానికి సిద్ధపడుతున్నారు. స్థానికంగా ప్రిన్సిపల్ ఉన్నప్పటికి ఏమాత్రం పట్టించుకోకపోవడంతో తాము సమస్యలను ఎవ్వరికి చెపుకోవాలో తెలియని పరిస్థితుల్లో బాలికలు ఉన్నారు. అంతేకాకుండా బాలికల హాస్టల్‌కి ఆనుకునే బాలుర హాస్టల్ కూడా ఉండటంతో మధ్యలో ఎలాంటి ప్రహరి లేకపోవడంతో కొందరు ఆకతాయిలు అమ్మాయిల హాస్టల్లో రాత్రి వేళల్లో సంచరిస్తున్నారు. వీరికి తోడు బాలికల హాస్టల్ వెనుకభాగం ఖాళీగా ఉండటంతో కొందరు మత్తుపదార్థాలు సేవిస్తూ అక్కడినుంచి హాస్టల్ వైపు వచ్చి వెక్కిలి చేష్టలు చేస్తున్నారని తమకి ఎంతో భయంగా ఉందని బాలికలు పేర్కొంటున్నారు.తమ సమస్యలు పరిష్కరించాలంటూ బాలికలు హాస్టల్ ముందు నిరసనకు దిగగా వెంటనే గురుకులం డియి యూసుఫ్, గురుకుల పాఠశాల డిప్యూటి సెక్ర టరీ ప్రసాద్ అక్కడికి చేరుకుని వారితో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తా మని హామీలు ఇచ్చారు. ఇదిలా ఉండగా జూబ్లిహిల్స్ నియోజకవర్గం బిజేపి ఇన్‌చార్జ్ లంకల దీపక్ రెడ్డి అక్కడికి చేరుకుని బాలికలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిధుల ద్వారా పవర్ బోర్ వెల్ వేయించామని హాస్టల్స్‌కి చుట్టూ ప్రహరి గోడ నిర్మించేందుకు నిధులు సమకూర్చేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలంటూ డిప్యూటి సెక్రటరీకి వినతీ పత్రం అందజేశారు.

# హైదరాబాద్ వార్త



## ప్రైవేటు బడుల్లో.. ఫీజుల నియంత్రణేది?



- ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల బాదుడు
- సగం ముందే కట్టాలని డిమాండ్
- ఆచరణకు నోచుకోని ఫీజుల నియంత్రణ
- **ఆందోళన చెందుతున్న సామాన్య కుటుంబాలు**
- విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

**సామాన్య కుటుంబాల విలవిల**

హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త : ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల పెంపుతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా ఆ కుటుంబాలు తమ పిల్లలకు విద్య అందించడం వారికి భారంగా మారింది. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ లోపించడంతో వారు ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకుంటూ పోతున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో ఏకంగా 50శాతం వరకు ఫీజులు పెంచారు. కోవిడ్ తర్వాత పరిస్థితులను అదనుగా తీసుకున్న పాఠశాలలు పిల్లల తల్లిదండ్రుల నుంచి అందినంత దోచుకునే విధంగా ఫీజులను ఎడాపెడా పెంచేశారు. అధీగాకా, సగం ఫీజును ముందుగానే చెల్లించాలనే నింబంధన పెట్టడం మరింత భారంగా మారింది. ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాం అంటూ ఇతరాత్రా ఖర్చుల పేరుతో అదనపుబాదుడు సరేసరి. మరోవైపు డీజిల్ ధర విపరీతంగా పెరిగిదంటూ రవాణా ఛార్జీల పెంపు పేరుతో 30శాతం వరకు పెంచారు. దీంతో పేదవాడికి ప్రైవేట్ విద్య తడిసి మోపెడవుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినా అంతంతమాత్రంగానే చదువు సాగుతోందని తల్లిదండ్రులు భావిస్తుండడంతో దీంతో చేసేదేమి లేక ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గుచూపుతున్నారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్తాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా 15 రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రపై చట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఇదే తరహాలో తెలంగాణలో కూడా తొలుత అమలు చేయాలని భావించి దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11వేల ప్రైవేట్ పాఠశాలలను ఈ ప్రత్యేక చట్టం నియంత్రణలోకి తేవాలని భావించింది. ఈ విషయంలో 2016లో ఆచార్య తిరుమలరావు కమిటీని నియమించింది. ఈ కమిటీ 2017లో ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులను కూడా చేసింది. స్కూళ్లలో విద్యార్థులు చేరే సమయంలో ఉన్న ఫీజు ఆ మరుసరి సంవత్సరమే ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయని, కొన్ని పాంంశాలలు ఏకంగా 25శాతం వరకు పెంచుతున్నట్లు కమిటీ దృష్టికి వచ్చింది. స్కూల్‌ను బట్టి రూ.12వేల నుంచి రూ.4లక్షల వరకు అధిక ఫీజు వసూలు చేస్తున్నట్లు కమిటీ గుర్తించింది. ఇష్టానుసారంగా కాకుండా మౌలిక వసతుల ఆధారంగా ఫీజులు పెంచాలని కమిటీ సూచించినా అది కార్యాచరణకు నోచుకోలేదు.

> ప్రభుత్వం మాత్రం నిర్ణీత ఫీజుల విధానాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నాయి. కార్పొరేట్ స్కూళ్ల హాస్టల్ వసతి కలుపుకొని రూ.1.60లక్షల నుంచి రూ.2.60లక్షల వరకు తీసుకుంటున్నాయి. నోటికీ వచ్చిందే ఫీజు అన్నట్లుగా అడ్డగోలుగా నిర్ణయించి రూ.10,500లు అడ్వాన్స్‌గా తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి. ఆయా కాలేజీల్లో చదివిస్తే తమ పిల్లలకు మంచి చదువు వస్తుందని, మంచి ర్యాంకు వస్తుందన్న ఆశలతో తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ అడిగినంత ఫీజు చెల్లిస్తున్నారు.

**రూ.లక్షల్లో ఫీజులు..**

**ఇష్టారాజ్యంగా నిర్ణయాలు**

జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ఓ ప్రైవేటు స్కూల్‌లో 7 తరగతిలో మంచి ర్యాంకుతో ఉత్తీర్ణుడైన కుశులు అనే విద్యారికి 8, 9, 10లలో చేర్పించేందుకు నగరంలోని ఓ కార్పొరేట్ స్కూల్ (రెసిడెన్షియల్) సంప్రదించారు. ఏడాదికి రూ.2.50 లక్షల ఫీజు అని చెప్పడంతో నోరెళ్లబెట్టాడు. చేసేదేంలేక సమీపంలోని మరో కార్పొరేట్ యాజమాన్యానికి చెందిన స్కూల్‌లో సంప్రదించారు. అక్కడ ఏడాదికి రూ.2.40 లక్షలు.. ఈ ఫీజుకు ఓకే అంటే సీటు ఇస్తామని చెప్పడంతో అవాక్కయ్యారు.. ఇది నగరంలో కార్పొరేట్, ప్రముఖ రెసిడెన్షియల్ స్కూళ్లల్లో అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజుల భాగోతం. లక్షల కొద్దీ ఫీజులు కట్టడం కోసం సతమతం అవుతున్న తల్లిదండ్రుల ఆందోళన.. విద్యార్థులకు నగరంలో మంచి విద్యా అందించాలనే సంకల్పంతో అడ్మిషన్ల కోసం నగరానికి పరుగెడు తున్నారు. అయితే కార్పొరేట్ స్కూళ్లల్లో సీట్లు అయిపోతున్నాయంటూ తల్లిదండ్రులను ఆందోళనలోకి నెట్టేసి అధిక ఫీజులను దండుకుంటు న్నాయి. ఫలానా స్కూల్‌లో చదివిస్తే మంచి ర్యాంకులు వస్తాయని, తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందనే ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్, ప్రముఖ ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## ఉపాధి హామీని కేంద్రం పటిష్టంగా అమలు చేయాలి

### ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు 850 రూపాయలు వేతనం చెల్లించాలి

**తెలంగాణ వ్యవసాయ వృత్తిదారులు యూనియన్**

సైఫాబాద్, జులై 3 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ డిమాండ్ చేసింది. యూపిఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తున్నదని యూనియన్ ఆరోపించింది. ఈ మేరకు తమ యూనియన్ ఈ పథకంపై గత మే నెల 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 5వ తేదీ వరకు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక లక్షా సంతకాల సేకరణ చేయడం జరిగిందని యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ లక్ష సంతకాల సేకరణ పత్రాలను సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పంచాయితీరాజ్ కమీషనర్‌కు సమర్పిస్తామన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లెల ప్రభుదాస్, జాతీయ కమిటీ సభ్యుడు మట్టగళ్ళ వెంకటయ్య, కార్యదర్శి మల్లెపాగా శ్రీనివాసులు, మహిళా విభాగం కార్యదర్శులు వెంకటేశ్వరమ్మ, పులి కల్పన, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు పి.శంకర్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు సక్రమంగా అమలు చేయకపోవంతో వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో ఒక వ్యక్తికే కాకుండా ప్రతి కూలీకి జాబ్‌కార్డు అందజేయాలని, ఒక్కొక్కరికి 200 పనిదినాలు కల్పించాలని, దరఖాస్తు ద్వారా కొరినప్పుడు పని కల్పించాలని, కోరిన తేదీన పని కల్పించలేకపోతే నష్టపరిహారం చెల్లించాలని, కనీస వేతనాల చట్టానికి కట్టుబడి ఎక్కువగా వేతనాలు చెల్లించాలని, 7వ వేతన సంఘం సిఫార్సుల మేరకు రోజుకు 850 రూపాయలు కూలీ చెల్లించాలని, పని దగ్గర సౌకర్యాలు, కూలీల హక్కు ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.



**సమావేశంలో మాట్లాడుతున్న పి.శంకర్**

## అత్యవసర సేవల కోసం 'వాకీ-టాకీ' ఉపయుక్తంగా ఉంటుంది



**మణికొండ మున్సిపాలిటీలో అందుబాటులోకి తీసుకువస్తున్న 'వాకీ-టాకీ'ని పరిశీలిస్తున్న కమిషనర్ ఫల్గుణ్ కుమార్**

నార్సింగి, జూలై 3 ప్రభాతవార్త : అత్యవసర సేవలను పర్యవేక్షించేందుకు "వాకీ-టాకీ" ఎంతగానో ఉపకరిస్తుందని మణికొండ మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్ కుమార్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వాకీ-టాకీల పనితీరును ఆయన పరిశీలించారు. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సిబ్బంది సైతం క్షణాల్లో స్పందిస్తున్న తీరు పట్ల కమీషనర్ ముగ్దులయ్యారు. పంచవటి కాలనీ, నెక్‌నాంపూర్ గ్రామాల వద్దకు సిబ్బందిని పంపించి వాకీ-టాకీల పనితీరును పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10లక్షల వ్యయంతో 22.వాకీ-టాకీలను కొనడం జరిగిందని, వీటి ద్వారా శానిటేషన్, ఇంజనీరింగ్, డిజాస్టర్ సిబ్బందిని క్షణాలలో కో-ఆర్డినేషన్ చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వరదలు, అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాల సమయంలో ఈ వాకీ-టాకీని ఉపయోగించి వేగంగా స్పందించడం, బాధిత ప్రజలకు సత్వర సేవలు అందించడం వీలు పడుతుందన్నారు. ఈ వాకీ-టాకీ 50.కిలోమీటర్ల పరిధిని కవర్ చేస్తుందని, మాటలు చాలా చక్కగా వినిపిస్తున్నాయని తెలిపారు. సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించుటూ, సత్వర సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే వీటిని కొనుగోలు చేశామని, చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ చేతులపై వీటిని ప్రారంభించబోతున్నామని కమీషనర్ ఫల్గుణ్ కుమార్ స్పష్టం చేశారు.

## బేగంపేట విమానాశ్రయంలో అఖిలేష్‌యాదవ్‌కు స్వాగతం పలికిన మంత్రులు

బేగంపేట జులై 3,ప్రభాతవార్త : సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు,ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి అఖిలేష్ యాదవ్ సోమవారం మధ్యాహ్నం గం 1.17నిలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.విమానాశ్రయంలో అఖిలేష్ యాదవ్ కు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,వేముల ప్రశాంతరెడ్డి,ఎంపీ.జోగిని పల్లి సంతోష్‌కుమార్,ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి లు ఘన స్వాగతం పలికారు.అక్కడి నుంచి అఖిలేష్ నేరుగా ప్రగతి భవన్ కు వెళ్లారు.ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అఖిలేష్ కు బొకే అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన బైకు ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

### మరో విద్యార్థికి తీవ్ర గాయాలు

ధర్నాచౌక్, జూలై 3, ప్రభాతవార్త: బైకు డివైడర్‌కు ఢీకొనటంతో ఒక ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెం దిన ఘటన గాంధీనగర్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. గాంధీనగర్ సీఐ మోహన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్లకు చెందిన విశాల్ (21), సాయి ప్రకాష్‌లు బోయినపల్లిలో ఒక రూమ్‌లో అద్దెకుఉంటూ కొంపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం స్నేహితుడి పుట్టినరోజు వేడుకల కోసం ఆర్‌టీసీ క్రాస్‌రోడ్సుకు వచ్చి తిరిగి రూమ్‌కు వెళ్లే క్రమంలో గాంధీ హాస్పటల్ దాటిన తర్వాత బైకు పిల్లర్ నెంబర్ 1003కు ఢీకొట్టింది. బండి మీద వెనకాల కూర్చున్న విశాల్ ఎగిరి రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయం అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. బండి నడుపుతున్న సాయిప్రకాష్‌కు కాలు విరగగా తీవ్ర గాయాలయ్యాయి. సాయిప్రకాష్‌ను చికిత్స నిమిత్తం గాంధీహాస్పటల్ కు తరలించగా, విశాల్ మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## నార్‌నౌల్ అగ్రవాల్ సమితి అధ్యక్షులుగా ఫంకజ్ కుమార్ అగర్వాల్



చార్మినార్,జూలై 3 ప్రభాతవార్త : నార్‌నౌల్ అగ్రవాల్ సమితి హైదరాబాద్-సికింద్రాబాద్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఘాన్సీ బజార్‌కు చెందిన ప్రముఖ వస్త్రాల వ్యాపారి ఫంకజ్ కుమార్ అగర్వాల్ నార్‌నౌల్ అగ్రవాల్ సమితి అధ్యక్షులుగా నియమితులయ్యారు.ప్రధాన కార్య దర్శిగా రవీందర్ అగర్వాల్,ఉపాధ్య క్షులుగా రాజేష్ అగర్వాల్,సంయుక్త కార్యదర్శిగా వినోద్ బన్సల్,కోశాధికారిగా కపిల్ అగర్వాల్,సభ్యులుగా అనూప అగర్వాల్, తరుణ్ కుమార్ అగర్వాల్, టి.సునీల్ అగర్వాల్,డాక్టర్ సరితా అగర్వాల్, రోహిత్, దేవేందర్,జితేందర్‌లు ఎన్నికయ్యారని సమితి అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటే ఆస్తులు అమ్ముకునే పరిస్థితి



హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న నిరుడు కృష్ణ

సికింద్రాబాద్, జులై 3 ప్రభాతవార్త : కార్పొరేట్ విద్యాలయాల్లో సామాన్య, మధ్య తరతగతి పిల్లలను చదివంచాలనంటే ఆస్తులు అమ్ముకునే పరిస్థితి ఉందని, ఇలాంటి పరిస్థితిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ నిరుడు కృష్ణ అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల వసూళ్లపై జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెన్నోజు శ్రీనివాస్ నిరుడు కృష్ణను తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా నియమించారు. నియామక పత్రాన్ని హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి. చంద్రకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అంద జేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇష్టారాజ్యాంగా ఫీజులు పెంచి తల్లితండ్రులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలను నియంత్రించాల్సిన ప్రభుత్వం మిన్నకుండడంతో వారికి అడ్డుఆదుపు లేకుండా పోయిందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అనుపో సాల వెంకటేష్, వైస్ చైర్మన్ యోగేష్ యాదవ్, బొంగు వెంకటేస్ గౌడ్, రవినాయక్, మదన్‌మోహన్, విజయ్ నాయక్, రమేష్ ముదిరాజ్, బింగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లెఫ్టినెంట్ గవర్నర్ చేతిలో అధికారాలు రాజ్యాంగ విరుద్ధం

### ఆప్ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపణ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

సైఫాబాద్, జులై 3 ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వ సేవలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగ వ్యతిరేకమైనదని, దీనిని తక్షణమే రద్దు చేయాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ ఆర్డినెన్స్ ఎన్నికలేని లెఫ్టినెంట్ గవర్నర్ చేతిలో అధికారాలు కల్పించడమేనని ఆరోపించారు. పరిపాలన సేవలపై ఢిల్లీలో ఆప్ అధికార పరిధిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ మార్గాన్ని ఉపయోగించుకోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ఎన్నికైన ప్రభుత్వ, పౌర సేవలను నియంత్రించే నల్ల ఆర్డినెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని పార్టీ కేంద్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు ఆప్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిరసన సభ నిర్వహించింది. ఈ సభకు అధ్యక్షత వహించిన సుధాకర్ మాట్లాడుతూ కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక ఆర్డినెన్సులను తీసుకువచ్చి దేశ సమాఖ్య నిరా ్మణాన్ని నాశనం చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు బుర్రా రాముగౌడ్, ఎం.డి.మాజీద్, డాక్టర్ పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ పనుల పరిశీలన

### రూ.50.లక్షలతో నిర్మితమవుతున్న కమ్యూనిటీహాల్



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ 5వ వార్డులో జరుగుతున్న కమ్యూనిటీహాల్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి

నార్సింగి, జులై 3 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని 5.వ,వార్డులో రూ.50.లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్ పనులను సోమవారం కార్పోరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారి ఎన్నికల బరిలో నిలిచిన నన్ను 5.వ,వార్డు ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించుకున్నారని, వారిచ్చిన అధికారంతో వారి సమస్యలను పరిష్కరిస్తున్నానని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను వెంటనే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నానని వివరించారు. హైదర్షాకోట్‌లోని దళితబస్తీలో 30.ఏళ్ల క్రితం నిర్మించిన కమ్యూనిటీహాల్ భవనం పెచ్చులూడి, పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో దాన్ని తొలగించి 350.గజాల స్థలంలో అధునాతన వసతులతో కూడిన కమ్యూనిటీహాల్‌ను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, స్థానిక బస్తీ పెద్దలు ధన్నాడ లక్ష్మణ్, నర్సిహ్మా, మధుసూదన్, ఎడ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాబాను వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి: లాస్య నందిత



మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ కార్పోరేటర్ లాస్య నందిత,మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్

కంటోన్మెంట్,జులై 3 ప్రభాతవార్త: శ్రీ సాయిబాబా స్వామి వారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ ఎమ్మెల్యే దివంగత ఎమ్మెల్యే కూతురు, మాజీ కార్పోరేటర్ లాస్య నందిత తెలిపారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలోని సాయి బాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథు లను ఆలయ చైర్మన్ చైర్మన్ సి.సంతోష్ యాదవ్,సుధాకర్ యాదవ్‌లు శాలువకప్పి పూలమాల లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, ఆలయ ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, వేణుగోపాల్ చారి, నరి ్సంహ్మా, భాస్కర్, రమేశ్, ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ, సాయిబాబ దేవాలయ అర్చకులు యుగంధర్ పాల్గొన్నారు.

## ఆట పాటలతో హోరెత్తించిన శ్రీమహంకాళి బోనాల ఉత్సవాలు



జోగిణి శ్యామలను బోనాల ఉత్సవ్ అవార్డుతో సత్కరిస్తున్న బండప్రకాష్, దైవజ్ఞశర్మ, ప్రవీణ్‌కుమార్‌గౌడ్

నాంపల్లి, జులై 3 ప్రభాతవార్త : అలనాటి నుండి నేటివరకు శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు హైదరాబాద్‌లో ఆషాఢమాసంలో, తెలంగాణలోని అన్నిజిల్లాల్లో శ్రావణమాసం అంగరంగ వైభవంగా చిన్నారుల నుండి ముదుసరి మహిళల వరకు అమ్మవారికి బోనాలను, పోతరాజుల విన్యాసాలు, ఫలహారబండ్లతో నైవేద్యం సమర్పించడం వేడుకలతో హోరెత్తించడం ఆనవాయితీగా వస్తూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా శ్రీమహంకాళి బోనాల ఉత్సవాలు నిలుస్తున్నాయని తెలంగాణ శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించి కోట్ల రూపాయల నిధులను కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా కన్నులపండువగా నిర్వహిస్తోందని ఆయన గుర్తుచేశారు. లాల్‌దర్వాజ వాస్తవ్యుడైన మహేష్‌గౌడ్ సింహవాహిని మహంకాళి దేవాలయ కమిటీ కార్యదర్శి, ప్రధాక కార్యదర్శి, అధ్యక్షుడుగా, ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు అధ్యక్షుడుగా ఆలయ అభివృద్ధికి కృషిచేస్తూ బోనాల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించి తుదిశ్వాస వరకు అహర్నిశలు శ్రమించారని సరస్వతీ ఉపాసకుడు దైవజశర్మ పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు వినతి పత్రం అందజేస్తున్న సంక్షేమసంఘాల ప్రతినిధులు

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, జులై 3 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమసంఘాల ప్రతినిధులు, బస్తీవాసులు సోమవారం ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

### కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్‌క్రిష్ణ

దుండిగల్, జులై 3 ప్రభాతవార్త : గురుపౌర్ణమి సందర్భంగా కిష్టాయిపల్లిలోని శ్రీసద్గురు సాయిబాబా ఆలయంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్‌నాయక్, ఎలుగారి సత్యనారాయణ, వావిలాల ఫాక్స్ వైస్‌చైర్మన్ విద్యానంద్‌రావు, భౌరంపేట ఫాక్స్ వైస్‌చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, ఇంద్రసేన, బండారి మహేష్, శ్రీనివాస్, అమర్‌సింగ్, నగేష్, బల్వంత్‌రెడ్డి, హరీష్, వెంకటేష్, సద్దాం, రాము, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## 5న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం

ధర్నాచౌక్, జులై 3, ప్రభాతవార్త: 5వ తేదీ బుధవారం టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు పి.సాయిబాబా తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా, పార్టీ బలోపేతానికై టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేపట్టబోయే బస్సుయాత్రను జయప్రదం చేయటానికి చేపట్టాల్సిన వ్యూహాల రూపకల్పన కోసం ఈ సమావేశం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. బుధవారం జరిగే ఈ సమావేశంకు టీడీపీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఎం.అరవిందకుమార్ గౌడ్, ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని, తదితర ముఖ్యమైన నేతలు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా నూతన కమిటీ కార్యవర్గ పరిచయం ఉంటుందని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## సాయిబాబా ఆలయంలో ఎడ్ల సుధాకర్‌రెడ్డి దంపతుల పూజలు



హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త: బాగ్ అంబర్‌పేట్ మల్లికార్జున నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో నాగేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎండ్ల సుధాకర్‌రెడ్డి -విశాలక్షిరెడ్డి దంపుతుల పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులిజగన్, రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజితారెడ్డి, మురళీకృష్ణ, జీవన్‌గౌడ్, కోట్ల రాములు, ఎం.జనార్ధన్, పొన్నాల చందర్, జెడి రాహుల్ ,దిలీప్‌కుమార్ నేత, ప్రణీత్‌రెడ్డి, సాయిపూర్ణ పాల్గొన్నారు.

## వాడవాడల్లో గురుపౌర్ణమి శోభ



స్నేహపూర్ కాలనీలో గురుపౌర్ణమి సందర్భంగా పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సురభీ వాణి దేవి

యూసుఫ్ గూడ, జులై 3, ప్రభాతవార్త : గురుపౌర్ణమి సందర్భంగా స్నేహపురి కాలనీలోని షిర్డి సాయిబాబా దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈపూజల కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ సురభీవాణి దేవి, బిజెపి సీనియర్ నాయకులు వద్దె పల్లి రాజేశ్వర్‌రావు, స్థానిక కార్పోరేటర్ కె.మహేందర్, మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. పెద్దఎత్తున భక్తులు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కళారత్న, ఆచార్య, ప్రొఫెసర్ ఎస్ఎమ్ కిరాన్, అధ్యక్షులు వినోద్ యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, చలమారెడ్డి, ఎమ్ఎల్ శ్రీనివాస్, దశరథ్ కుమార్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో



జిటియస్ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి పూజల్లో పాల్గొన్న కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్

శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయి బాబా దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే స్వామివారికి కాగడహారతి, మహాన్యాభిషేకం, సంస్థాన హారతి, గోత్ర నామాలతో బాబా వారికి అర్చనలు, దుని పూజ, సామూహిక శ్రీసాయి వ్రతములు, మధ్యాహ్న హారతి, భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చిన్న రమేష్, కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య, నిజాంబాద్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 15న కులగణన-ఓబిసి సమస్యలపై జాతీయ సదస్సు

### ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కిరణ్‌కుమార్, రాజు, బాలశ్రీనివాస్, కె.విగౌడ్

హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త: ఈనెల 15న కులగణన-ఓబిసి సమస్యలపై రవీంద్రభారతిలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా ఓబిసి స్టూ డెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే ఈకన్వెన్షన్‌కుకు ఢిల్లీలోని జెఎన్‌యు, పాండిచ్చేరి యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ ఇతర కేంద్ర విశ్వవిద్యాలయాల నుంచి ఐఐటీలు, ఎన్ఐటిలు నుంచి విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్లు పాల్గొంటారని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా డిఎంకె పార్టీ పార్లమెంట్ సభ్యులు పి.విల్సన్, తెలంగాణ ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, వద్దిరాజు రవిచంద్ర, తమిళనాడు నుంచి ఓబిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ కరుణానిధి పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ అధ్యక్షుడు డాక్టర్ హరి, పిడికిలి రాజు, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాలశ్రీనివాస్, సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ కె.వి. గౌడ్ ,భద్ర అరుణ్,కేతన్, కొండల్, సాయి కిరణన, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఆగస్టు 4నుంచి 7వరకు అంతర్జాతీయ ప్లాస్టిక్ ఎక్స్‌పో

హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త: ఆగస్టు 4నుంచి 7వరకు హైటెక్స్‌లో "అంతర్జాతీయ ప్లాస్టిక్ ఎక్స్‌పో " నిర్వహించనున్నట్లు తెలంగాణ అడ్ ఆంధ్రా ప్లాస్టిక్ తయారీదారుల సంఘం (టాప్మా) ప్రెసిడెంట్ విమలేష్‌గుప్తా తెలిపారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఎఫ్‌టిసిసిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ, మధ్య భారతవును అతిపెద్ద ఎక్స్‌పోగా ఇది నిలుస్తుందని నాలుగురోజులపాటు జరిగే ఈకార్యక్రమంలో ప్రపంచవ్యాప్తగా 500మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారని తెలిపారు. స్పెషాలిటీ కెమికల్స్, ప్రాసెస్ మిషనరీ, ప్రింటింగ్, రా మెటీరియల్స్, ప్రాసెసింగ్ తర్వాత ఉపయోగించే పరికరాలు, నాణ్యత పరీక్షించే పరికరాలు, ప్రదర్శనించనున్నట్లు తెలిపారు. ఈప్రదర్శనుకు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఆల్ ఇండియా ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్, ఆర్గనైజేషన్ ఆఫ్ ప్లాస్టిక్ ప్రాసెసర్ ఆఫ్ ఇండియాలతోపాటు తెలంగాణ ప్రభుత్వంసైతం మద్దతు తెలిపిందన్నారు. హైప్లెక్స్ చైర్మన్ బిఎల్ బండారి మాట్లాడుతూ స్మార్ట్ ప్లాస్టిక్‌లు, సంకలిత తయారీ పరిశ్రమలో కొన్ని ముఖ్యమైన పోకడలు, అవకాశాలు, ఆవిష్కరణలకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు అధికార ప్రతినిధి అనిల్‌రెడ్డి వెన్నం తదితరులు ఉన్నారు.

## జీవితాన్ని సన్మార్గంలో నడిపించేవారు గురువులు

### బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభసభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లక్ష్మణ్

ధర్నాచౌక్, జులై 3, ప్రభాతవార్త: జీవితాన్ని సన్మార్గంలో నడిపించేవారు గురువులేనని, అందుకే తల్లి తండ్రుల తరువాతి స్థానం గురువులదేనని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. సోమవారం గురుపూర్ణిమ సందర్భంగా ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గురువులు దైవ సమానులని, అందుకే మన పురాణాలలో సైతం గురువులకు అత్యున్నత స్థానం ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పోరేటర్ ఎం.సుప్రియా నవీన్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## పెళ్లికి ముందే వరకట్న వేధింపుల యువకుడిపై కేసు నమోదు

హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త: నిశ్చితార్థం జరిగిన మరుసటి నుంచి వరకట్న వేధింపులకు పాల్పడుతన్న యువకుడిపై బంజారాహిల్స్ పోలీసుల కేసు నమోదు చేశారు. గతేడాది మార్చి 1న కంట్రీ క్లబ్‌లో రోహిత్ డేవిడ్‌పాల్‌కు ఓయువతితో నిశ్చి తార్థమైంది. నిశ్చితార్థం కోసం యువతి కుటుంబసభ్యులు సుమారు 10లక్షలు ఖర్చు చేశారు. గతేడాది జులైలో పెళ్ళి చేయాలని నిశ్చయించారు. ఈక్రమంలో రోహిత్, అతని తల్లి అనిత వివాహం గురించి మాట్లాడితే దాటవేస్తూ వచ్చారు. ఈక్రమంలో రూ.2కోట్లు కట్నం ఇస్తేనే వివాహం చేసుకుంటానంటూ యువతితో పాటు కుటుంబసభ్యులను రోహిత్ వేదింపులకు గురి చేశాడు. యువతి, ఆమె తల్లిదం డ్రులు ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా బసవేశ్వరస్వామి వచనాలతో నృత్యరూపకం

నాంపల్లి, జులై 3 ప్రభాతవార్త : బసవ సంక్షేమ సమితి, రాష్ట్ర వీరశైవ లింగాయత్, తెలంగాణ రాష్ట్ర లింగ బలిజ సంఘం, రాష్ట్రీయ బసవదళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6 రాత్రి 6గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వచన సంస్కృతి అభియాన్ నిర్వహణలో దేశంలోనే మొదటిసారిగా ఎంపికచేయబడిన 38 బసవ వచనాలతో తుమ్‌హారే శివ అవుర్ కోయిానహీ హిందీ నృత్యరూపకం స్నేహకప్పన్న దర్శకత్వంలో పండితారాధ్య శివాచార్య స్వామీజీ నేతృత్వంలో, సి.అశ్వత్ సంగీత దర్శకత్వంలో ప్రదర్శించనున్నట్లు బసవ సంక్షేమ సమితి అధ్యక్షుడు కల్వ మల్లికార్జునప్ప మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ మార్కెంటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా తర్లబాలు శకమఠం పట్టాధ్యక్షుడు పండితారాధ్య శివచార్య స్వామిజీ, సిద్ధయ్య మహాస్వామి తదితరులు పాల్గొంటారని, అధికసంఖ్యలో లింగాయత్‌లు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆస్వాదించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తొలి తెలుగు సినీ నేపథ్య గాయకుడు ఎంఎస్.రామారావు

### కార్పొరేటర్ పావనీ వినయకుమార్



పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

చిక్కడపల్లి, జులై 3 ప్రభాతవార్త: సుందరదాసుగా పిలవబడే ఎంఎస్.రామారావు తెలుగులో సుందరకాండ గానం చేసి ప్రతి తెలుగువారి ఇంట్లో ప్రసిద్ధులయ్యారని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. ఎంఎస్.రామారావు 102వ జయంతి సభ సోమవారం వివేక్‌నగర్‌లోని ఎంఎస్.రామారావు వీధిలో ఎంఎస్ఆర్.ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పావనీ వినయకుమార్ మాట్లాడుతూ ఎంఎస్.రామారావు తొలి తెలుగు సినీ నేపథ్యగాయకుడిగా ఎంఎస్.రామారావు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జ్ కిరణ్, తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

## ఆనంద్‌కుమార్‌గౌడ్ పూజలు



సాయిబాబా మందిరంలో పూజలు చేసిన బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్,జులై 3 ప్రభాతవార్త: గురు పౌర్ణమిన్ని పురస ్కరించుకుని సోమవారం విజయ్‌నగర్ కాలనీ క్యాలాష్ నగర్‌లో ఉన్న సాయి బాబా దేవాలయంలో నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ సంజయ్, బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ అగర్వాల్, విజయ్‌నగర్ కాలనీ అధ్యక్షులు జి.అభిషేక్ మురళీ, లక్ష్మినారాయణ, నరేందర్, అశ్విన్ మార్గం, పవన్, రాజారెడ్డి, రవి ముదిరాజ్ పాల్గొన్నారు.

## 45 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పోరేటర్

హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని నెహ్రూనగర్‌లో 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, శనివారం స్థానిక కార్పోరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూనగర్‌లో పాదయాత్ర చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కోరిన విధంగా కాలనీలో వీధి దీపాలను వెంటనే ఏర్పాటు చేస్తామని, దశల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులతో నియోజకవ ర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలు కొత్త రూపురేఖలు మారనున్నాయని చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పాదయాత్రలు నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కారిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే శ్రీఉమామహేశ్వరి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. రానున్న బోనాల పండుగ నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆలయానికి రంగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రవీణ్, రమణారెడ్డి, విజేందర్, గురునాథ్, శేఖర్, భరత్‌రాజు, రాము, రంజీత్‌రెడ్డి, విశ్వనాథ్, వెంకటేష్, సంతోష్, నిరంజన్, లక్ష్మి పాల్గొన్నారు.

## నాలాల పరివాహక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### మర్రి రాజశేఖర్ రెడ్డి



6వ వార్డులోని నాలా పరివాహక ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

అడ్డగుట్ట, జులై 3 ప్రభాతవార్త: వరా ్షకాలంలో నాలా పరివాహక ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి మ ర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం కంటోన్మెంట్ 6వ వార్డు లోని హర్ష వర్ధన్ కాలనీ, రామ్ రెడ్డి కాలనీ, మారుతీ ఎవెన్యూ ప్రాంతాల్లో ఉన్న నాలాలను మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, డి.ఈ.బాలక్రిష్ణ, ఏఈ అరవింద్‌లతో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, రాజు ్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

**ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా..** కంటోన్మెంట్‌లోని పలు ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర రెడ్డి తెలిపారు. 5వ వార్డు కాకగూడలో ప్రసిద్ధిగాంచిన జడల మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన చండీ యాగం పూజా మహోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారుక. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు పెద్దాల నర్సింహ్మా, ఆలయ కమిటీ ప్రతినిధులు అనీల్, సంతోష్, బలరామ్, అశోక్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, రాజా సింగ్, అజయ్ యాదవ్,పోశెట్టి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌గుప్తను సన్మానించిన భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త



గన్‌ఫౌండ్రి, జులై 3 ప్రభాతవార్త:తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త టి.డి.ఎ ఆటో పార్ట్ అధ్యక్షులుగా నియమితులైన శ్రీనివాస్ గుప్తనుమ శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ప్రతినిధులు శ్రీరామోజ్ రంజనీ,సూర్యశుక్లా, ఠాకూర్ వికాష్‌సింగ్,మనోజ్, నందు,ప్రవీణ్‌యాదవ్,అజయ్,భరత్ పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ బాధితులకు నష్టపరిహారం చెల్లించి ఉంటే రోడ్డు మరింత అభివృద్ధి చెంది ఉండేది : అందెల



మహాజన సంపర్క్ పాదయాత్ర చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూలై 3 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్డు విస్తరణ వల్ల నష్టపోయిన వారికి తగిన పరిహారం చెల్లించి ఉంటే రోడ్డు ఇంకా ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం ఉదయంనుండి సాయంత్రంవరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ జయసూర్యపట్నం నుండి పలు కాలనీలు, రాగన్నగూడ గ్రామం మీదుగా కుర్మల్‌గూడ వరకు సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ప్రజలసమస్యలను తెలుసుకుంటూ కేంద్ర పథకాలను ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర నిధులతో కూడా రోడ్ల అభివృద్ధి జరిగిందని అన్నారు.

రోడ్డు విస్తరణ వల్ల స్వంత ఆస్తులకు నష్టం కలిగిన వారికి నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, నాయకులు తర్రె మల్లేష్ యాదవ్, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, పోరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, జక్కిడి మధుసూదన్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

## వడ్డెర వృత్తిదారులకు గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని ధర్నా

**తుర్కయాంజాల్, జూలై 3 ప్రభాతవార్త :** వడ్డెర వృత్తిదారులకు గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని సోమవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందన్నారు వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, రాష్ట్రంలో సుమారుగా 4 వేల సొసైటీలు ఉన్న ఇప్పటికి కూడా ఒక్క పైసా కూడా ఖర్చు చేయడం లేదన్నారు. వడ్డెర వృత్తిదారులు చనిపోతే కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదన్నారు. వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించి వెనుకబడిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య సలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబల్ బెడ్ రూములు, రేషన్ కార్డులు, పింఛన్లు, ప్రతి నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఈఎండి లేకుండా 30% ప్రభుత్వ పనుల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల నాయకులు దేరంగుల రూప, గుర్రం మహేశ్, తన్నీరు సైమన్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యనగర్‌లో గురుపూర్ణిమ వేడుకలు



పూజలు నిర్వహిస్తున్న దేవాలయ కమిటి ఛైర్మన్ రాంరెడ్డి దంపతులు

**సైదాబాద్, జూలై 3 ప్రభాతవార్త:** బిఎన్‌రెడ్డినగర్‌చౌరస్తా చైతన్యనగర్ కాలనీలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం కాకడహారతి అనంతరం సాయినాథునికి పంచామృత అభిషేకము, అర్చన, సామూహిక సాయి సత్య వ్రతము, మధ్యాహ్నాహారతి, అన్నప్రసాదర వితరణ, సంధ్యాహారతి, సేజ్ హారతి కార్యక్రమాలను భక్త జన సందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సాయినాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి రాంరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిప్పర్తి జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5వ తేదీన నిర్వహించే యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**తుర్కయాంజాల్, జూలై 3 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించే యువ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజవర్గ బిఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షులు కందాడ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బిఆర్ఎస్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు కొత్తకుర్మ కార్తీక్ ఆధ్వర్యంలో మన్నెగూడ జెఎంఆర్ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందాడ సురేందర్‌రెడ్డి, నిట్టు జగదీష్ హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలో 5 వేల మందితో యువ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మన మంతా పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. 5వ తేదీన జరిగే యువ సమ్మేళనానికి బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, సామ బాలకృష్ణారెడ్డి, ఆర్ల కృష్ణ, గౌని వినోద్‌గౌడ్, మర్రి సంపతీశ్వర్‌రెడ్డి, తావుల లల్లు, తుమ్మలపల్లి వెంకటరెడ్డి, తావుల శ్రీనాథ్, శ్రీకాంత్‌చారి, మధుసూదన్‌రెడ్డి, కార్తీక్, కలకొండ రవి, కొల్లూరు నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇవ్వాలి




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**ఎల్.బి.నగర్, జులై 3 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన డబల్ బెడ్‌రూమ్ హామీని వెంటనే నెరవేర్చాలని సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆందోజు రవీంద్రచారి డిమాండ్ చేశారు. 2016లో ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్‌రూముల ఇండ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి సమావేశం సోమవారం న్యూనాగోల్‌లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్‌పి దాంగే భవన్లో బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్‌రూమ్‌ల పథకాన్ని లబ్దిదారులకు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తూ వెంటనే ఇల్లు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. జీవనోపాధికోసం హైదరాబాదులో జీవిస్తున్న కుటుంబాలు కిరాయిలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని, పెరుగుతున్న అధిక ధరలతో కుటుంబాలు రోడ్ల మీదికి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉప్పల మండలకార్యదర్శి రామ్‌నారాయణ, నాయకులు పి.రామనారాయణ, భూపతి సురేష్, చింతల లలిత, ఎస్.రాములు, పి.మధు, సంజన, యు. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించిన బిజెపి కార్పొరేటర్లు



మేయర్ అధ్యక్షతన జరుగుతున్న బడంగ్‌పేట్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం

**సరూర్‌నగర్, జూలై 3 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్‌మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాన్ని బిజెపి కార్పొరేటర్లు బహిష్కరించారు. సోమవారం కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన బడంగ్‌పేట్‌లోని కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. అయితే సమావేశానికి సంబంధించిన ఎజెండాను పరిశీలించిన బిజెపి కార్పొరేటర్లు తీవ్ర అసహనానికి గురయ్యారు. నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష జరుగుతున్నదనీ అధికార బిఆర్ఎస్ కార్పొరేటర్లకే ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారని బిజెపి కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్పొరేటరు జెనిగె పద్మఅయిలయ్యాయాదవ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, నిమ్మల సునీతశ్రీకాంత్‌గౌడ్, గూడెపు ఇంద్రసేన, రామోజీ అమిత, బంగారు అనితారాణి సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు.

## బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన : ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి, జూలై 3 ప్రభాతవార్త :** ఈస్ట్‌ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని షిరిడినగర్‌లో జరుగుతున్న బాక్స్ డ్రెన్ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా కాలనీలలో నెలకొన్నసమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జీతంద్రనాథ్, ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్,నాయకులు జగదీష్‌గౌడ్,బద్దం పరశురాంరెడ్డి, పిట్ల శ్రీనివాస్, జిఎన్‌వి సతీష్‌కుమార్, రాముయాదవ్, గుండా నిరంజన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ దేశ భక్తితో మెలగాలి: కల్నల్ అనిల్‌కుమార్




విద్యార్థుల గౌరవ వందనం తీసుకుంటున్న కల్నల్ అనిల్‌కుమార్

**సరూర్‌నగర్, జూలై 3 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ దేశభక్తితో మెలగాలని కల్నల్ అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లోనున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో కొత్త అకాడెమీ సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ఇన్విస్టిటర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థి సభ్యుల ప్రమాణ స్వీకారం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్నల్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి సేవ చేయాలనే ఆలోచన విద్యార్థి దశ నుండే రావాలని సూచించారు. ఎన్‌సిసి శిక్షణ పొంది సర్టిఫికెట్లు అందుకున్న వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని ఆయన వెల్లడించారు. కాగా ఇన్విస్టిటర్ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ ఫైనాన్షియల్ డైరెక్టర్ ఎస్.బలరాం, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత మల్కా కొమురయ్య, సిఇఒ మల్కా యశస్వి, ప్రిన్సిపాల్ టి.పద్మ జ్యోతి తురాగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా అన్నదానం

**ఎల్.బి.నగర్, జులై 3 ప్రభాతవార్త:** గురుపౌర్ణిమ సందర్భంగా తట్టిఅన్నారంలో రంగారెడ్డి జిల్లా రాజస్థాన్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఎలిమినేట్ జంగారెడ్డిలు హాజరయ్యారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వారికి నిర్వాహకులు తలపాగా చుట్టి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రింకుగౌర్, కొత్త తిరుమల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో సమస్య ఉంటే యాప్ ద్వారా కంప్లెయింట్ చేయవచ్చు : ప్రేమ్‌కుమార్



అన్ లైన్ కంప్లైంట్లను పరిశీలిస్తున్న జడ్సీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, జూలై 3 ప్రభాతవార్త :** ఈస్ట్ అనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలని డివిజన్ వార్డు కార్యాలయాన్ని జోనల్ కమిషర్ శ్రీనివాస్‌రెడ్డి కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు అన్ లైన్ ద్వారా వచ్చే కంప్లైంట్లను పరిశీలించారు. డివిజన్‌లో ఏదైనా సమస్య ఉంటే జిహెచ్‌ఎంసి యాప్ ద్వారా కంప్లెయింట్ ఇవ్వవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి రాజు,ఈ ఈ లక్ష్మణ్, ఏసీపి గజానంద్, డీఈ లౌక్యా, సెక్షన్ అధికారి దయానంద్, ఎఎంహెచ్ఒ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీకాంత్, సత్యమూర్తి, బ్రహ్మయ్య, ఉమాపతి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు,

## కిటకిటలాడిన సాయిబాబా దేవాలయం బాబా దర్శనం చేసుకున్న ప్రముఖులు



బాబా దర్శనంలో పాల్గొన్న మంత్రి సబితారెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**ఎల్.బి.నగర్, జులై 3 ప్రభాతవార్త :** గురుపౌర్ణమి సందర్భంగా దిల్‌సుక్‌నగర్‌లోని శ్రీ షిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్ దేవాలయంలో బాబాను దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. గురు పూర్ణిమ వేడుకలు నిర్వహిస్తుండడంతో దేవాలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. బాబాను పలువురు ప్రముఖులు కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, వీరితో పాటు పలువురు ప్రముఖులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సత్కరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా దేవాలయంలో వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బి.వి.శ్యాంకుమార్ పద్మాకర్ ఆత్రే, జనరల్ సెక్రెటరీ పి.లక్ష్మీ దుర్గ, ఫైనాన్స్ సెక్రటరీ ఆర్.శివశంకరరావు, జాయింట్ సెక్రెటరీ వి.వి.రవికుమార్, ఎం.శ్యామలారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి.కృష్ణవేణి, బి.కిరణ్ కుమార్, కోడి రాజశేఖర్, సాయి కృష్ణ షిండే తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే మంచిరెడ్డి



డ్వాక్రా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

**అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 3 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని జాఫర్‌గూడ గ్రామంలో 18 లక్షల రూపాయల నిధులతో డ్వాక్రా భవనం, బీసీ కమ్యూనిటీ హాల్, మరో 20 లక్షల రూపాయల నిధులతో గ్రామపంచాయతీ భవనాన్ని, పిగ్లిపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలో డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు, సిసి రోడ్లు, మిషన్ భగీరథ మంచినీళ్ల ఇంటింటికి వచ్చేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తానని హామీ నిచ్చారు. నియోజకవర్గాన్నీ ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రణాళిక రూపొందించి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు : ఛైర్మన్ సూగూరు రమేష్

**మలక్‌పేట, జూలై 3 ప్రభాతవార్త :** మలక్‌పేట పల్టాన్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక అంశాల గురించి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ ఛైర్మన్ సూగూరు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం సాయంత్రం 7 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధాత్మిక అంశాలను బోధించడంతోపాటు, హిందూ సంస్కృతి, సాంప్రదాయాల గురించి వివరించడం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి భక్తి గీతాలు, పాటలు, భజనలు నిర్వహించడం జరిగిందన్నారు. 20 సంవత్సరాలలోపు వారు పాల్గొనవచ్చని తెలిపారు. సాంప్రదాయ దస్తులను ధరించి కార్యక్రమానికి రావాలని సూచించారు. ఆసక్తి గలవారు వి.మధుసూదన్‌శర్మ 9885992760, బి.పారిజాతరెడ్డి 9000333444 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒ మార్తాండరావు, ఆలయ అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, కాసుల చంద్రశేఖరశర్మ, సభ్యులు శెట్టి విజయ్‌కుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణు అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి నాయకులు

**సరూర్‌నగర్, జూలై 3 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్‌గౌడ్, ప్రధానకార్యదర్శి జె.శ్రీనివాస్ నాయక్‌ల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 33వ డివిజన్‌లోని ప్రాంతాలకు చెందిన పలువురు బిజెపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర మంత్రి సబితాఇంద్రారెడ్డి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులైన నోముల లక్ష్మణరావు, మోడల భీమన్నసాగర్, ధనరాజ్ శ్రీనివాస్‌లతో పాటు పలువురు సబితారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి పార్టీ కండువాలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్ వేముల నర్సింహ, సిరూర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేటలో గురు పౌర్ణిమ వేడుకలు

**మలక్‌పేట, జూలై 3 ప్రభాతవార్త :** మలక్‌పేటలో గురు పౌర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో దేవాలయ ఛైర్మన్ వేమూరి రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంత త చేకూరుతుందన్నారు. దేవాలయంలో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, చీపురు రాజారావుగౌడ్, నరేందర్‌ముదిరాజ్, పి.టి.శంకర్‌ముదిరాజ్, ఎం. వెంకటేశ్వరరావు, హరిబాబు, చౌకి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి మహోత్సవం

**ఎల్.బి.నగర్, జులై 3 ప్రభాతవార్త:** గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమాన్ని చైతన్యపురి డివిజన్ శ్రీవెంకటసాయినగర్ శ్రీసాయి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు దేవాలయం ఛైర్మన్ ఎన్.శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. గురు పౌర్ణమి మహోత్సవానికి శ్రీసాయిబాబా సమస్త షిరిడి ముఖ్య పూజారి కెటి. ధర్మాధికారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ లింగాల నాగేశ్వరరావు, కొత్తపేట డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ దంపతులు హాజరై బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.

## బాబా ఆలయాల్లో మేయర్ పారిజాత పూజలు

**సరూర్‌నగర్, జూలై 3 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో సోమవారం జరిగిన గురు పూర్ణిమ ఉత్సవాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం ఆమె మీర్‌పేట్‌లోని సాయిబాబా దేవాలయానికి అదే విధంగా నాదర్‌గుల్‌లోని బాబా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో బడంగ్‌పేట్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సుభాన్ యాదవ్, నర్సింహ, జ్యోతి, పోరెడ్డి సురేందర్‌రెడ్డి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



సాయిబాబా దర్శనం చేసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జులై 3 ప్రభాతవార్త:** గురుపౌర్ణమి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులు దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీషిరిడి సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్‌కుమార్, ముద్రబోయిన శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డిఅన్నారం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, దేవాలయం ఛైర్మన్ గుండా మల్లయ్య, సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకామాయి సాయిబాబా పీఠంలో కనుల పండువగా గురు పూర్ణిమ ఉత్సవాలు

**సరూర్‌నగర్, జూలై 3 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో సోమవారం గురుపూర్ణిమ ఉత్సవాలు కనుల పండువగా జరిగాయి. పీఠాధిపతి శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మంగళ శాసనములతో జరిగిన ఉత్సవాలకు రాజ్యసభ సభ్యుడు, తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ ఐఎఎస్ అధికారిణి జానకి ఆర్ కొండపి తదితర ప్రముఖులు హాజరై బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. పీఠంలో మేడి పాదుకల ప్రతిష్ట, ఈశ్వరాభిషేకం పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో వనం రంగయ్య, సూర్యనారాయణరెడ్డి, జమునారెడ్డి, లక్ష్మణాచారి, రమేష్‌గౌడ్, పల్లె పాండు గౌడ్, విజయసారథి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఆస్ట్రేలియాకు చెందిన రాజకీయ నేత డాక్టర్ ఎన్.కృష్ణ, లక్ష్మి, జయలక్ష్మి, సుందరలక్ష్మి పాల్గొన్నారు.

## సాయి ఆలయాల్లో ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు



సాయి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, జూలై 3 ప్రభాతవార్త :** గురు పౌర్ణమి సందర్భంగా ఆనంద్‌భాగ్ ఆర్‌యుబి వద్ద ఉన్న సాయిబాబా దేవాలయం, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ శ్రీ ద్వారకామాయి సాయిబాబా దేవాలయం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీత రాముయాదవ్, జితేంద్రనాథ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు బద్దమ్ పరశురాంరెడ్డి, పిట్ల శ్రీనివాస్, జిఎన్‌వి సతిష్ కుమార్, రాముయాదవ్, మధుసూదన్‌రావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపురిలో అన్నదాన కార్యక్రమం

**ఎల్.బి.నగర్, జులై 3 ప్రభాతవార్త:** గురుపౌర్ణమి పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ అల్కాపురికాలనీలోని శ్రీషిరిడి సాయిబాబా దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా అల్కాపురి పార్కులో జరిగిన అన్నదాన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్‌రావు, బొడ్డుపల్లి మహేందర్, వంగల శ్రీకాంత్‌రెడ్డి, విప్లవరెడ్డి, అశోక్, సంతోష్‌కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ఘనంగా ప్రత్యేక పూజలు



సాయిబాబా ఆలయంలో దర్శించిన ముద్దగౌని లక్ష్మీప్రసన్న తదితరులు



విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, జూలై 3 ప్రభాతవార్త :** గురు పౌర్ణమి సందర్భంగా బియన్‌రెడ్డి నగర్ డివిజన్ విజయపురికాలనీ ఫేస్1 లోని షిరిడి సాయిబాబా ఆలయాలలో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా దివ్య ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వైదేహినగర్ సాయిబాబా ఆలయంలో నిరుపేద విద్యార్థులకు స్కూల్‌బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, లంచ్ బ్యాగులను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రావు, కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రావు, పర్వత్ రెడ్డి సెక్రటరీ, గోపాల్‌రెడ్డి, ఏవి ప్రసాద్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

**వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో...** గురు పౌర్ణమిని పురస్కరించుకుని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ పక్కన వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు భంభం అన్వర్‌ఆనందబాబా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌రెడ్డి నిర్వహించిన జిహెచ్‌ఎంసి కార్మికులకు చీరలు పంపిణీ, అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి విచ్చేసి బాబాకు పూజలు నిర్వహించి అనంతరం చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ నిర్వాహకుడు సంజీవరెడ్డి, కొలిశెట్టి సంజయ్‌కుమార్, సామా మహేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఎస్ శివకుమార్, లక్ష్మణ్‌గౌడ్, కే.సంజీవరెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.

**వైదేహినగర్ సాయిస్థలిలో...** గురుపౌర్ణమి సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్‌గౌడ్ వైదేహినగర్ సాయిస్థలి సాయిబాబా మందిరం, గాయత్రీ నగర్ బ్యాంకు కాలనీ సాయి బాబా మందిరాలలో సాయిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు హనుమంతరావు, వెంకట్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, స్వామి, మార్తమ్మ, సరస్వతి, సత్తమ్మ, శేఖర్, ఉపేందర్, పద్మ, మధు, రవీందర్ గుప్తా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.